అంబేద్కర్ మార్గం అనుసరణీయం

కాచిగూడ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ సమగ్రత, భద్రతను దృష్టిలో పెట్టుకుని అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షుడు బొమ్మ రఘురాం నేత, జెల్ల నరేందర్, వెంకట్, వాసు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం

చిక్కడపల్లి: ప్రతి ఒక్కరూ రక్తదానం ప్రాణ దాతలు కావాలని ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం అన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని విష్ణు ఐఏఎస్ అకాడమీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ఇటీవల గ్రూప్-1పరీక్షలలో ర్యాంకులు సాధించిన వారు సైతం వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ విష్ణు, టీజేఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య, నాయకులు మెరుగు శ్రీనివాస్‌యాదవ్, నరేష్, దొరబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మేర కులవృత్తి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ముషీరాబాద్: తెలంగాణ మేర కులవృత్తి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని సోమవారం కిలా మైసమ్మ దేవాలయం వద్ద నిర్వహించారు. మాడిశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పెండ్యాల శ్రీనివాస్, తాళ్ల శంకరన్నలు పాల్గొన్నారు. అనంతతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా వాడపల్లి మాధవ్, ప్రధాన కార్యదర్శిగా ఓదెల రమేష వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాడిశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా డాక్టర్ శ్రీనివాష్, కోశాధికారిగా కర్నే శ్యాంకుమార్‌లను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా ఆరుగురు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 11 మంది, రాష్ట్ర కార్యదర్శులుగా 11 మందిని, ఇద్దరు ప్రధాన కార్యదర్శులుగా, ఆర్గనైజర్ సెక్రటరీలుగా గోరవంతం రవి, మేడిగా రాంబాబు, పోడిశెట్టి తిరుపతి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కవిత, సంతోష్, వాసుదేవరావు, శ్రీనివాస్, మాజీ చైర్మన్ రాయి వెంకటేష్, పోడిశెట్టి రమేష్‌కుమార్, వాడపల్లి భాను, గట్ల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ జీవో కాపీని సీఎంకు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం

హిమాయత్‌నగర్: ఎస్సీ వర్గీకరణ జీవోను వర్గీకరణ సబ్ కమిటీ బృందం సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వడాన్ని మాదిగ సమాజం స్వాగతిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. జీవో కాపీని మందకృష్ణ మాదిగకు ఇవ్వొద్దన్నారు. సోమవారం పిడమర్తి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు చేపట్టిన సూటు బూటు, బ్లూ షర్ట్స్, జై భీమ్ ర్యాలీని మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ ప్రారంభించారు.

ఓపెన్ యూనివర్సిటీలో గోరటి వెంకన్న పాట

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన 'సామాజిక సాధికారత' వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం, పూర్వ విద్యార్థుల సంఘం, యారో అడ్వర్టయిజింగ్ సంస్థ సంయుక్తంగా సోమవారం సాయంత్రం ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆధ్వర్యంలో 'గోరటి పాట' సంగీత సంధ్య కార్యక్రమాన్ని యూనివర్సిటీలోని భవనం వెంకట్రాం ఆడిటోరియంలో నిర్వహించారు.

మహిళ అదృశ్యం

కాచిగూడ: ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బర్కత్‌పుర రత్నానగర్‌కు చెందిన మహిళ సంధ్య (32) ఆదివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో సోమవారం బాధితురాలి భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేశారు.

లిఫ్ట్ గుంతలో పడి గాయపడ్డ వాచ్‌మెన్ మృతి

కాచిగూడ: లిఫ్ట గుంతలో పడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వాచ్‌మెన్ మృతి చెందాడు. ఈ ఘటన ఇటీవల కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతీమార్కెట్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మోతీమార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న భవనం మొదటి అంతస్తు నుంచి పడి వాచ్‌మెన్ సుభాష్ తిలక్(51) తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సోమవారం అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గాంధీనగర్ వై జంక్షన్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, న్యాయవాది ఈద సాయి, నేతలు







అంబర్‌పేట, కాచిగూడ, సత్యానగర్‌లలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత **డాక్టర్** బీఆర్ అంబేడ్కర్ జయంతి **వేడుకలు** సోమవారం అంబర్‌పేట, **ముషీరాబాద్** నియోజకవర్గాల్లో ఘనంగా **జరిగాయి.** ఈ సందర్భంగా అంబేడ్కర్‌కు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేడ్కర్ అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శనీయుడని కొనియాడారు. అంబేడ్కర్ ఆలోచనలు దేశానికే దిక్సూచి అని అన్నారు. అంబేడ్కర్ ఆశయాలను సాధిద్దామని.. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు.

– అంబర్‌పేట,ముషీరాబాద్ జోన్ బృందం

వాడవాడలా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు



నగర కేంద్ర గ్రంథాలయంలో జరిగిన వేడుకల్లో చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ, ఉద్యోగులు, విద్యార్థులు



శ్రీరమణ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య



శ్రీరమణ చౌరస్తాలో బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ వీహెచ్, కాంగ్రెస్ నేతలు



లింగంపల్లి చౌరస్తాలో.. నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉమారాణి



గోల్నాకలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



నివాళులర్పిస్తున్న నల్లకుంట మాజీ కార్పొరేటర్ వనం రమేష్



నల్లకుంటలో.. సేవాదళ్ మాజీ చీఫ్ ఆర్గనైజర్ పొన్నాడ సుబ్రహ్మణ్యం



ఇందిరాపార్క్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ నేతలు



సత్యనగర్‌లో.. అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయికృష్ణయాదవ్, నాయకులు



అంబేడ్కర్‌నగర్‌లో.. రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు



శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జీ.దీపక్‌కుమార్ తదితరులు



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో నివాళులర్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి



బాగ్‌అంబర్‌పేటలో జరిగిన జయంతి వేడుకల్లో బీజేపీ నేతలు డాక్టర్ గౌతంరావు తదితరులు



నల్లకుంట నర్సింహబస్తీలో.. ఓబీసీ వైస్‌చైర్మన్ కట్టెల సుభాష్, హరినాథ్‌రెడ్డి



ముషీరాబాద్‌లో.. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, అరవింద్‌కుమార్‌యాదవ్



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని, బీజేపీ నేతలు



విష్ణు ఐఏఎస్ అకాడమీలో రక్తదాన శిబిరంలో ఎమ్మెల్సీ, ప్రొ. కోదండరామ్, డైరెక్టర్ విష్ణువర్ధన్



జయంతి వేడుకల్లో ఆల్ ఇండియా ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు



కుద్బిగూడలో.. నివాళులర్పిస్తున్న ప్రముఖ సామాజికవేత్త దీపక్ కుమార్



ముషీరాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎర్ల హరిబాబుయాదవ్, శివముదిరాజ్



ముషీరాబాద్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, కల్పనాయాదవ్, వాజీద్‌హుస్సేన్



మాలబస్తీలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న గాంధీనగర్ యువజన సంఘం నాయకులు



బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ, అధ్యాపకులు



సూర్యనగర్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సురేందర్, వేణు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ సీనియర్ నేత నైషదం సత్యనారాయణమూర్తి



అశోక్‌నగర్ చౌరస్తాలో.. కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, అభిషేక్‌కెనడీ



డీబీపీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ర్యాలీ



నివాళులర్పిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గాంధీనగర్ డివిజన్‌లోని ప్రతి బస్తీ, గల్లీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సభకు తరలి రావాలన్నారు. 27వ తేదీన పార్టీ జెండాను ఆవిష్కరించుకొని ఆ తర్వాత గల్లీలు, ఇళ్లపై జెండాను ఎగురవేయాలని సూచించారు. ఆ రోజు డివిజన్ మొత్తం గులాబీమయం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కొండపల్లి మాధవ్, ముఠా నరేష్, యువ నేత ముఠా జైసింహ, నాయకులు పోతుల శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, జి.పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి...

కవాడిగూడ: లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శెట్టి బలిజ ఫంక్షన్‌హాల్‌లో కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఆరు డివిజన్ల నుంచి వేలాదిగా వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలన్నారు. సభ విజయవంతంలో కార్యకర్తల బాధ్యతే ఎక్కువగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్లి రికార్డు సృష్టించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఎన్‌డీ సాయికృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, దినేష్, ఆర్.రాంచందర్, రాజుయాదవ్, సాజిద్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.





గాంధీనగర్, కవాడిగూడ డివిజన్ల విస్తృస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువ నేతలు ముఠా జైసింహ, నాయకులు రాకేష్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్

విద్యుత్ దీపాలకు మరమ్మతులు

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో కొంత కాలంగా వెలగని వీధి దీపాల స్థానంలో కొత్త వాటిని అమర్చారు. మరికొన్ని వాటికి మరమ్మతులు చేశారు. ఈ పనులను విద్యుత్‌శాఖ ఏఈ సంతోష్‌ఆనంద్, భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్ పర్యవేక్షించారు.

దంత సంరక్షణతో మెరుగైన ఆరోగ్యం

ముషీరాబాద్: దంత సంరక్షణ వల్ల మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని గాంధీ ఆసుపత్రి రిటైర్డ్ డెంటల్ సర్జన్ డాక్టర్ నాగేశ్వర్ రావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్, డాక్టర్ ఓ ఎన్ రావు చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నాగేశ్వర్‌రావు విద్యార్థినులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. అదే విధంగా విద్యార్థినులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అశోక్, దేవరాజ్, మహేష్, అక్షయ్, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు




టీఆర్టీ కాలనీలోని దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహిస్తున్న పండితులు

నల్లకుంట: నల్లకుంట టీఆర్టీ కాలనీలోని విజయ గణపతి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నడుమ గురువందనం, గోపూజ, అష్టోత్తర శతకలశ స్థాపన చేశారు. అనంతరం 11.4గంటలకు వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల నడుమ యంత్ర ప్రతిష్ఠతో ధ్వజస్తంభ స్థాపన జరిగింది. అనంతరం సిద్ధిబుద్ధి సహిత విజయ గణపతి కల్యాణం నేత్ర పర్వంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రతినిధులు నాగరాజు, రమేష్, ధ్వజస్తంభ దాతలు సత్తి, చిన్న గంగిరెడ్డి, విజయలక్ష్మి దంపతులు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సునీత దంపతులు, పెదరామకృష్ణారెడ్డి, భవాని దంపతులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వేడుకగా సీతారాముల రథోత్సవం

చిక్కడపల్లి: వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల రథోత్సవం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా చిక్కడపల్లి, వివేక్‌నగర్, కాపువాడ, త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం వీధి, అశోక్‌నగర్ చామాన్ గుండా రథోత్సవం సాగింది. ఈ సందర్భంగా ఆలయన చైర్మన్ జానకీసుధాకర్ మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ దేవనాథం, వేదపండితులు బుగ్గా లక్ష్మిపతి శర్మ, కందాళ వెంకటాద్రి, కమిటీ సభ్యులు పద్మావతి, నిర్మల, శ్యామ్‌కుమార్, నీతారాణి, వెంకటశివకుమార్, మురికి గణేష్, శరత్‌జీ పాల్గొన్నారు.



సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో సాగిన రథోత్సవంలో వేదపండితులు